తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

బుధవారం

08 ఏప్రిల్ 2026

పేజీలు : 12



# ఇష్టారాజ్యంగా పేలుడు పదార్థాలు

- బ్లాస్టింగ్ అక్రమమా..?..సక్రమమా..? ఆందోళనలో రైతులు
- కనుమరుగవుతున్న విద్యుత్ థర్మల్ ప్లాంట్ పిల్లర్లు

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 06,(జనంసాక్షి): కల్వకుర్తిరెవిన్యూ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి,ఊరుకొండ మండలాలలోని అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.మండల పరిధిలోని బాంబులు పేలిన శబ్దాలు వినిపించాయని రైతులు,గ్రామస్తులు పేర్కొన్నారు. మండలంలోని నిబంధనలు ఉల్లంఘిస్తూ బ్లాస్టింగులకు పాల్పడుతున్నారు.పేలుళ్లశబ్దాలతో శివారు దద్దరిల్లుతూ యుద్ధ భూమిని తలపిస్తుంది.శివారులోనివిండ్ పవర్ ప్రాజెక్ట్ లో భాగంగా దాదాపు 12 ఫీట్ల వెడల్పు,18 ఫీట్ల ఎత్తులో (భూగర్భం అనుసరించి) సిమెంట్, 24 ఎంఎం కి పైగా సీకు ఉన్న సిమెంట్ బిడ్డు ఉండటంతో ఎలాంటి అనుమతులు లేకున్నా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ పొలంలో బ్లాస్టింగ్స్ నిర్వహిస్తున్నారు. మిగతా8లో

# అమృత్ 2.0 పథకంలో పనులను వేగవంతంగా పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 7 జనంసాక్షి వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను సందర్శించి తనిఖీ చేశా రు. మొదట పట్టణంలోని మర్రికుంట పాల కేంద్రం వెనుక నిర్మిస్తున్న నీటి ట్యాం కును పరిశీలించారు. ప్రస్తుతం వనపర్తి పట్టణంలో ఎన్ని నీటి ట్యాంకులు ఉన్నాయని వాటి సామర్థ్యం ఎంత అని కలెక్టర్ ఆరా తీశారు. పబ్లిక్ హెల్త్ డి ఈ స్పందిస్తూ ప్రస్తు తం వనపర్తి పట్టణంలో 6.5 ఎం ఎల్ డి సామర్థ్యంతో 30 వాటర్ ట్యాంకులు ఉన్నా యని చెప్పారు. ఇంకా పట్టణానికి అదనంగా 5.5 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకులు అవసరం ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం అమృత్ పథకంలో భాగంగా 8 ట్యాంకులు మంజూరైనట్లు, వాటి లో 5 ట్యాం కుల పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యా యని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయా లని ఆదేశించారు. దీంతోపాటుగా మున్సిపా లిటీ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

**పెద్దగూడెం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ సందర్శన**

వనపర్తి మండలం పెద్దగూడెం శివారులోని పెద్దగూడెం శివారులోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని కలెక్టర్ సందర్శించారు. కాలనీలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన సిసి రోడ్డు పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కాలనీలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులే ఉంటున్నారా లేదా తనిఖీ చేయమని తహసిల్దార్ కు సూచించారు.

కాలనీవాసులు తాగునీరు సహా పలు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కోర్పోల్‌లో డ్రైనేజ్ సోక్‌పిట్‌ల పరిశీలన



చౌటకూర్, ఏప్రిల్ 07 (జనం సాక్షి): మండలంలోని కోర్పోల్ గ్రామాన్ని జిల్లా అడిషనల్ డీఆర్డీఓ జి. బాలరాజు మంగళవారం సందర్శించి, గ్రామంలో నూతనంగా నిర్మించిన డ్రైనేజ్ ఎండ్ పాయింట్ సోక్‌పిట్ ( ఇంకుడు గుంతలను) పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అడిషనల్ డీఆర్డీఓ గ్రామంలో మురుగునీరు రోడ్లపైకి రాకుండా, ఇంటి వద్దే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రైనేజ్ ఎండ్ పాయింట్‌లను ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, ఇవి భూగర్భజలాల పెరుగుదలకు దోహదపడతాయని తెలియజేశారు. అనంతరం అడిషనల్ డి ఆర్ డి ఓ పంచాయతీరాజ్ పంచాయతీ సెక్రటరీల క్యాలెండర్, డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బషీర్, నరేష్ సందీప్ వేణుగోపాల్, పావని, నర్సింలు మల్లేశం, కృష్ణవేణి షూలమతి, మంజుల, రంజిత్ పాల్గొన్నారు. తదుపరి మండల పరిషత్ మిగతా8లో



# పిహెచ్‌సిలో కలెక్టర్ తనిఖీ

మెదక్ ఏప్రిల్ 7 (జనం సాక్షి) ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హవేలీఘనాపూర్ మండలంలోని సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పలు ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. టుగెదర్ ఆర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్అ నే థీమ్‌ను ప్రస్తావిస్తూ, ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధుల లేమి మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలగలిపిన సమగ్ర స్థితి అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తహసిల్దార్ సింధు రేణుక సర్జన సర్పంచ్ వినోద స్థానిక వైద్యులు వినయ్ సుశీల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగూర్ నీటిపై హెచ్‌ఆర్సీ కీలక ఆదేశాలు



## ఫలించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి కృషి

## రైతుల పక్షాన బిఆర్‌ఎస్ పోరాటం ఫలితం

## హెచ్‌ఆర్సీ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపిన పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 7 (జనం సాక్షి): సింగూర్ నీటి సమస్యపై తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ (హెచ్‌ఆర్సీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. గణపూర్ ఆయాకట్ట పరిధిలోని రైతులకు సాగునీరు అందిం చేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి 0.30 టీఎంసీ నీటిని 12 రోజుల పాటు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఫార్సు చేసింది. ఈ విషయంపై మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి రైతులతో కలిసి సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ప్రతిమ మిగతా8లో



## సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం

**- నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం**

ఊర్కొండ ఏప్రిల్ 07, (జనం సాక్షి)
ఆపదలో ఉన్న పేదవాడికి సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని నర్సంపల్లి సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం అన్నారు. మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన చిమ్మల రాఘుమారెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి నుండి 27000 వేల రూపాయల చెక్కును మంగళవారం గ్రామ సర్పంచ్ శైలజ శ్రీశైలం కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ఆపదలో సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి, చిమ్ముల తిరుపతిరెడ్డి, వెంకట్ రెడ్డి, నిరంజన్ ,జంగయ్య , సీతమ్మ, బుక్ కీపర్ పరమేశ్వరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆర్థిక సహాయం



రేవల్లి, ఏప్రిల్ 08 (జనంసాక్షి)
రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి చెందిన కుంటి దానమ్మ భర్త ఎర్రన్న (80), గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూపు సభ్యులు మృతురాలి కుమారుడు నిరంజన్ కు 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జి. కురుమయ్య, ఉపాధ్యక్షులు బి. శీను, కోశాధికారి కే. రాజు, ప్రచార కార్యదర్శి కే. కిరణ్, హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు వి. బుడ్డయ్య, టి. రమేష్, పి. సుల్తాన్, పి. రాములు, కే. మధు, బి. శీను, కే. కుర్మయ్య, వి. రాములు, కే. రాములు, టి. బాలపీరు, టి. దేవరాజు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని కాపాడిన క్షేత్రస్థాయి అధికారి సాయి



నారాయణపేట ఏప్రిల్ 7(జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రం లో గురిముల్లా సత్యమ్మ భర్త గోపాల్ రెడ్డి అనే వృద్ధు రాలు రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్నట్లు గమనించిన స్థానిక ట్రాఫిక్ పోలీస్ ఎస్సై ఆమెను సురక్షితంగా మంగళవారం ఆర్డీఓ కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఆర్డీఓ వృద్ధు రాలి వివరాలు తెలుసుకొని వెంటనే క్షేత్రస్థాయి అధికారి సాయికి సమాచారం అందిం చారు.అనంతరం ఆర్డీఓ ఆదేశాల మేరకు వృద్ధురా లిని వయోవృద్ధుల ఆశ్ర మంలో తాత్కాలికంగా చేర్పించారు.వృద్ధురాలికి కుమారుడు ఉన్నట్లు తెలిసి నందున, ఆయనను పిలిపిం చి తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల ను చూసుకోవాలని సూచి స్తూ, అవసరమైతే చట్టపర మైన చర్యలు తీసుకుంటా మని ఆర్డీఓ హెచ్చరించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారి సాయి మాట్లాడు తూ అనాధగా లేదా సహా యం అవసరమైన వృద్ధులు ఎక్కడ కనిపించినా వెంటనే మాకు సమాచారం అందిస్తే తగిన సహాయం అందిస్తా ము అని తెలిపారు.

# భూ సారాన్ని పెంచడంలో రైతులు కృషి చేయాలి

తూప్రాన్ ఏప్రిల్7(జనం సాక్షి): భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకుంటూ భూసారాన్ని పెంచడంలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త ప్రతాపరెడ్డి తెలిపారు. మండలంలోని గుండ్రెడ్డిపల్లి లో భూసార సంరక్షణ దేశవ్యాప్త జన అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ ప్రతాపరెడ్డి శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం తునికి మాట్లాడుతూ భూసారాన్ని కాపాడుకుంటూ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అలాగే పచ్చిరొట్ట పంటలు సాగుచేస్తూ భూమి యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచుకుంటూ యాజమాన్య పద్ధతులు చేపట్టినట్టయితే భూమి సమతుల్యత దెబ్బతినకుండా భూమిలోని సేంద్రియ కార్బన్ పెంచుకోవడంతో పాటు ,భూమి ఆరోగ్యం మెరుగుపడి రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగామల్లు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షల ఆధారంగా పోషక యాజమాన్య పద్ధతులు చేపట్టాలని అలాగే రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు అధి కమోతాదులో వాడాలని రైతులకు



వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు శాస్త్రవేత్తలు మండల వ్యవసాయ అధికారి గంగామల్లు ,వ్యవసాయ విస్తరణ అధికారి ఇంద్రయ్య రైతుకు పాల్గొన్నారు.

## డివిజన్ కోసం పోరాడుతాం నియోజకవర్గాన్ని సాధిస్తాం

**- బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్**



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 07 : చేర్యాల పాత నియోజకవర్గాన్ని డిలిమిటేషన్ లో భాగంగా పునరుద్ధరించాలని, రెవెన్యూ డివిజన్ సాధనకు పోరాడుతామని బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల అసమర్ధత వల్లే చేర్యాల ప్రాంతం రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోయి ఈ ప్రాంతాన్ని మూడు ముక్కలుగా విభజించి తీవ్ర అన్యాయం చేశారని ఆ పార్టీ నేతల వైఖరిపై ధ్వజమెత్తారు. బిజెపి ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ సాధన కోసం పోరాడుతూ కేంద్ర మంత్రులను కలిసి నియోజకవర్గాన్ని సాధించుకునేంతవరకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో గుర్జకుంట సర్పంచ్ బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం సురేందర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఉట్లపల్లి సురేష్, సీనియర్ నాయకులు అవుశెర్ల నరసింహులు, గోపాల్ రెడ్డి, గుడ్ల అంజయ్య , ఇప్పకాయల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల మనీష్, బీజేవైఎం నాయకులు మాచర్ల ప్రవీణ్ గౌడ్, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహం తాళాలు తీయాల్సిందే

జడ్చర్ల, ఏప్రిల్ 7 (జనంసాక్షి): హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ సందర్శనకు ఆటంకాలు కల్పించడంపై మంగళవారం మాజీ జడ్పీ వైస్ చైర్మన్ డాక్టర్ కొడుగల్ యాదయ్య మండిపడ్డారు. రూ. 146 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ



చారిత్రక కట్టడం గేట్లకు తాళాలు వేయడం దళితుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 14 లోపు వెంటనే తాళాలు తొలగించి ప్రజలందరికీ దర్శనం కల్పించాలని, లేనిపక్షంలో నిరసనలు చేపడతామని డిమాండ్ చేశారు. దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విషయంపై మౌనం వీడాలని ఆయన హితవు పలికారు.

## జొన్న వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 07 (జనం సాక్షి) నియోజకవర్గంలో జొన్న అలాగే వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు మంగళవారం మనూర్ మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది అని రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అని రైతులకు రైతు రుణమాఫీ 2 లక్షల వరకు చేస్తామని దొంగ మాటలు మాయమాటలు చెప్పి ఏ ఒక్కరికి కూడా రుణమాఫీ చేయలేదు అని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 15000 వేల రూపాయలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసి రెండు పర్యాయాలు రైతు భరోసా పథకం వేయకుండా రైతులను మోసం చేసి ఈ పంటకు కూడా ఎన్ని ఎకరాలు ఉన్న ఒక ఎకరాకు 6000 మాత్రమే వేసి రైతులను మోసం చేస్తుంది అని తెలిపారు. అలాగే నారాయణఖేడ్ నియోజకవర్గం లో జొన్నలు, కందులు, మొక్కజొన్న మరియు వరి పంటలు వచ్చి రోజులు గడుస్తున్న ఈ ప్రభుత్వం ఈ పాలకులు నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారం ప్రతి పంటకు బోనస్ వేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ జడ్పిటిసి నాగేందర్, మాజీ సర్పంచ్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తోటపల్లి గ్రామ వార్డు సభ్యులు



బెజ్జంకి, ఏప్రిల్ 07 (జనం సాక్షి):మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వార్డు సభ్యులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముత్త బీరయ్య,దయ్యాల ఐలవ్వఐలయ్య,ఏనుగుల అనితఅశోక్,నల్లగొండ రాములు,జనగం లక్ష్మిలక్ష్మయ్యలను మానకొండూరు శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటపల్లి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల ఐలేష్,బైర సంతోష్,గుంటి అంజి,గుంటి అశోక్,గుంటి ఓదెయ్య,ఒగ్గు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభను కనబరిచిన వనపర్తి మెడికో విద్యార్థులు

## విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 7 జనంసాక్షి

రాష్ట్రంలో వనపర్తి జిల్లా ఎంబీబీఎస్ చివరి సంవత్సరం పార్ట్ - 1లో విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణత శాతం సాధించినందుకు,ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, అభినందనలు తెలిపిన,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు అభినందనలు తెలిపారు. ఎంబీబీఎస్ చివరి సంవత్సరం పార్ట్ - 1లో రాష్ట్రంలోనే ఉత్తమ ఉత్తీర్ణత శాతం కనబర్చిన వనపర్తి వైద్య కళాశాలకు,ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఉత్తమ అవార్డు జ్ఞాపికను, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. మల్లికార్జున్ అందుకున్నారు.వైద్య విద్యలో చివరి సంవత్సరం పార్ట్ -1 లో వనపర్తి వైద్య కళాశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో ఓవరాల్ ఉత్తమ ఉత్తీర్ణత ఫలితాలు సాధించినందుకు మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు జ్ఞాపికను అందుకున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. మల్లికార్జున్ నేడొక ప్రకటనలో తెలిపారు.



ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ మంగళవారం రవీంద్ర భారతిలో వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలోని వైద్య కళాశాలలు ఆయా విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు రాష్ట్ర వైద్య శాఖ మంత్రి చేతుల మీదుగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా పి. మల్లికార్జున్, కళాశాల సూపరింటెండెంట్ డా. అరుణ మంత్రి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.రాష్ట్రంలో వనపర్తి జిల్లాకు మంచి పేరు సంపాదించినందుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉత్తీర్ణత సాధించిన మెడికల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని అభినందించారు.రాబోయే కాలంలో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.



## పరిసరాల పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్

తూప్రాన్ ఏప్రిల్ 7 (జనం సాక్షి): తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం పరిసరాల పరిశుభ్రత పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు మున్సిపల్ చైర్మన్ గౌంది రజిని రవీంద్ర గౌడ్ తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి వార్డులో శానిటేషన్ ,పచ్చదనం పరిశుభ్రత , తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాలు ప్రతి వార్డులో చేపట్టాలని వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు కోఫ్లీలో ఆధ్వర్యంలో నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధి 1వ వార్డులో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రతి గల్లీలో సీసీ రోడ్లు వీధులలో ఉన్న చెత్తను మున్సిపల్ సిబ్బంది చేత పరిశుభ్రం చేయించి, వార్డులో మహిళలకు, యువకులకు పచ్చదనం పరిశుభ్రత పై చైర్ పర్సన్ రజిని రవీందర్ గౌడ్ అవగాహన కల్పించి మంగళ వారం శుక్రవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ సమత కాశి రెడ్డి, కౌన్సిలర్ చెలిమెల రాములు,జైపాల్ రాథోడ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద కొడుకు నై ఉంటా : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 7 జనంసాక్షి



ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కల సహకారం కోసం ఎదురుచూస్తున్న,ఆ కుటుంబాలకు నేడు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి వారి సొంత ఇంటి కలను, సహకారం చేసింది నేటి కాంగ్రెస్ సర్కార్ మశీగళవారం వనపర్తి మండలం అంకురు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుని,గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారుల ఇళ్లకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా అంకుర్ గ్రామానికి చెందిన, భాగ్యలక్ష్మి భీష్ముడు,కొండకింది శారద శేఖర్ రెడ్డి, కావేరి వెంకటేశ్వర్ రెడ్డి, నిర్మల శేఖర్ రెడ్డి, మాధవి ముత్యాలు, కుటుంబాలకు సంబంధించిన దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో సొంత ఇల్లు కట్టుకోలేక పాత ఇళ్లల్లో ఇబ్బందులు పడ్డామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత ఇంటి కల సహకారం అయ్యిందని,తమ కల సహకారం చేసిన ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, తమ ఇంటి పెద్ద కొడుకు లాగా తన సొంత అన్నలాగా గృహ ప్రవేశాలకు, హాజరై మాకు నూతన వస్త్రాలను అందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

**పెద్ద కొడుకు నై ఉంటా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి తాను పెద్దకొడుకుగా పని చేస్తానని, నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చెప్పారు. వనపర్తి పట్టణంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశాలకు ఆయనా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు తన తరపున పుట్టింటి కానుకగా నూతన వస్త్రాలను అందించి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారూ.



20వ వార్డుకు చెందిన ఏర్పుల శాంతమ్మ గురువయ్య,రామేశ్వరమ్మ బాలస్వామి, 15 వ వార్డు కు చెందిన అలివేల నరేందర్, 33 వ వార్డుకు చెందిన నస్రీన్ బేగం అబ్దుల్ రెహమాన్ కుటుంబాలకు ఆయన నూతన వస్త్రాలను అందించారు.తమ సొంత ఇంటి కల నెరవేరుతుందో లేదో అని భయపడిన తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్నో రాజ్యాలు మారాయి రాజకీయ నాయకులు మారారు గాని ఒక ఇల్లు కట్టించలేదనీ కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు చేయూ తనిస్తూ సొంత ఇంటిని ఏర్పాటు చేస్తుందని వారు చెప్పారు. ఈ సందర్భంగా సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, పట్టణ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం సింగూర్ నీటి విడుదలకు విజ్ఞప్తి

హెచ్ఆర్సీని ఆశ్రయించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ ఏప్రిల్ 7(జనం సాక్షి )



మెదక్ జిల్లా రైతులకు సాగునీరు అందించాలన్న డిమాండ్‌తో మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్సీ) కమిషనర్‌ను ఆశ్రయించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్ల పాటు రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించామని, సింగూర్ జలాలను మెదక్ జిల్లాకు అంకితం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మాజీ పేర్కొన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా తీసుకున్న చర్యల వల్ల మెదక్ జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి చెందిందని, సింగూర్ నీటి వినియోగంతో వేలాది ఎకరాలు సాగులోకి వచ్చాయని వివరించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.గణపూర్ ఆయకట్టు పరిధిలో పంటలు వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం పంటలు పొట్ట దశలో ఉండగా, నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలస్యంగా క్రాప్ హాలిడే ప్రకటించడంతో రైతులు నష్టపోయారని విమర్శించారు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో కనీసం ఒక తడి నీరు అందిస్తే పంట నిలబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల నష్టాన్ని నివారించేందుకు సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఘణపురం ఆనకట్టకు అత్యవసరంగా 0.3 టీఎంసీ నీటిని విడుదల చేయాలని హెచ్ఆర్సీ కమిషనర్‌ను కోరారు.ఈ నీటి విడుదలతో ఎంఎన్, ఎఫ్ఎన్ కాలువల కింద ఉన్న పాపన్నపేట, కొల్చారం, హవేళి ఘణాపూర్, మెదక్ మండలాల రైతులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రైతుల అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రెండు రోజుల్లోపు నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.వీరి వెంట జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, కొడుపాక సర్పంచ్ కాశినాథ్ రావు, ఎంకేపల్లి మాజీ సర్పంచ్ బద్రి మల్లేశం తదితరులు, అలాగే కొడుపాక, ఎంకేపల్లి, నాగ్సాన్‌పల్లి, గాజులగూడెం,చిత్రియల్ గ్రామాల రైతులు ఉన్నారు.

**సింగూర్ నీటి విడుదలపై హెచ్ఆర్సీ సానుకూల స్పందన..**

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి, రైతుల వినతిపై హెచ్ఆర్సీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సింగూర్ నుంచి రైతులకు నీరు విడుదలయ్యేలా సంబంధిత అధికారులతో చర్చించి తగిన సిఫారసులు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ విషయంపై స్పష్టమైన సమాచారం అందిస్తానని కమిషనర్ తెలిపారు.

## బీరంగూడ అభివృద్ధి కృషి చేద్దాం

**- బీరంగూడ అధ్యక్షులు అదెల్లి రవీందర్**



సంగారెడ్డి, ఏప్రిల్ 08 (జనం సాక్షి)

బీరంగూడ డివిజన్ లో పేరుకు పోయిన అనేక సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిబీరంగూడ అభివృద్ధికి కృషి చేద్దాంమని బీరంగూడ అధ్యక్షులు అదెల్లి రవీందర్ పేర్కొన్నారు. బీరంగూడ కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ అధ్యక్షతన కమిటీ సమావేశం బీరంగూడ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో బీరంగూడ అభివృద్ధి కీ సంబంధించి త్వరలో అధికారులను ప్రజాప్రతినిధులును కలవాలని నిర్ణయం చేశామన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ , ప్రకాష్ రెడ్డి, ఉపాధక్షులు సత్యనారాయణ, కిష్టయ్య , ప్రధాన కార్యదర్శి వీరేశం, కార్యదర్శి బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్, కోశాధికారి బంటు శివ, మాకం మల్లేష్, బంటు ప్రవీణ్, ఎడ్ల అశోక్ పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధాన ఉత్సవం

మక్తల్, ఏప్రిల్ 07 (జనంసాక్షి)

డ్రాగన్ సోటోఖాన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే గ్రీటింగ్ బెల్ట్ లో భాగంగా మక్తల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు కరాటే గ్రీటింగ్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. 50 మంది విద్యార్థినిలకు గాను 30 ఎల్లో బెల్టులు, 10 గ్రీన్ బెల్ట్ లు, 10ఆరెంజ్ బెల్ట్ లు ప్రదానం చేశారు. అనంతరం కరాటే క్లబ్ ఫౌండర్ శాలంబిన్ ఉమర్ మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే ఎంత అవసరమన్నారు. ప్రత్యేకంగా విద్యార్థినిలకు చూయిస్తూ నేటి కాలంలో ఆత్మ రక్షణ ఎంత అవసరమని ఆత్మ రక్షణే కాకుండా వారి యొక్క మానసిక వికాసానికి కరాటి దోహదపడు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కె అంజన్ ప్రసాద్, ఎగ్జామినర్, సి అమ్రేష్, కస్తూర్బా గాంధీహాస్టల్ రాధిక మేడం, రాజు విజేత, హాస్టల్స్ యాజమాన్యం పాల్గొన్నారు.






## విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యం

**- మండల విద్యాధికారి వెంకట నర్సింలు**

సంగారెడ్డి, ఏప్రిల్ 07 (జనం సాక్షి) విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ ముఖ్యంమని సంగారెడ్డి మండల విద్యాధికారి వెంకట నర్సింలు పేర్కొ న్నారు. సెంట్ ఆన్స్ హై స్కూల్లో విద్యా ప్రావీణ్య పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి




మండల విద్యాధికారి వెంకట నర్సింలు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువు తో పాటు క్రమశిక్షణ నేర్చుకోవాలని విద్యార్థు లకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కే. అంథోని రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు మంచి చేతిరాత, అబాకస్, ఐఐటీ లో నైపుణ్యం, ఇన్నోవాటివ్ ఇంగ్లీష్, గణితం,సైన్స్, హిందీలో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులను బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించడం జరిగిందన్నారు. ఈ విజయాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తల్లిదండ్రుల సహకారంతో ఫలితాలు సాధించమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 7,జనంసాక్షిన్యూస్:-కల్వకుర్తి పట్టణానికి చెందిన శ్రావణ్ కుమార్ గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ నిన్న రాత్రి మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి వాళ్ల కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు ఎజాస్,కొల్లోజు రాజేష్ కుమార్,మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్,శివ అఖిల్,దున్న సురేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**- హస్తాల్పూర్ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి**

వెల్దుర్తి ఏప్రిల్ 7 జనం సాక్షి

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య విద్యార్థులకు అందుతుందని హస్తాల్పూర్ గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో ప్రవేట్ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సర్పంచ్ తో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి నవనీత మహేష్ లు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉందని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడారు. గ్రామంలో ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న మానసను ఎనిమిదో తరగతిలో చేర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు విద్యావంతులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవ అందించడమే ప్రజా పలన ప్రగతి ప్రణాళిక

**- ఎంపిడిఓ సతీష్**

తూప్రాన్ ఏప్రిల్ 7 (జనం సాక్షి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికని కార్యక్రమమని ఎంపీడీవో సతీష్ తెలిపారు. తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్. సతీష్, హాస్పిటల్ సూపరింటెండెంట్ అమర్ సింగ్ పాల్గొని వైద్య సేవలను పర్యవేక్షించారు. ఈ ప్రణాళిక ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరా యంగా కొనసాగుతాయని



అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థల నిర్వహణ: ఆరోగ్య కేంద్రాల వంటి ప్రభుత్వ సంస్థల ప్రాంగణాలను శుభ్రపరిచి, మెరుగైన వసతులు కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ స్టాఫ్, ఈజీఎస్ ఏపిఓ, హాస్పిటల్ సిబ్బంది, వైద్య సేవలు పొందుతున్న వారు పాల్గొ న్నారు. ఈ 99 రోజుల ప్రణాళికను సమర్థవం తంగా అమలు చేస్తూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## కల్వకుర్తి 13వ వార్డులో సీసీ రోడ్ పనులు ప్రారంభం

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 7,జనంసాక్షి:- కల్వకుర్తి మున్సిపాలిటీలోని 13వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను మంగళవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు



పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు బోడ నర్సింహా, రాజేష్ కుమార్, గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు హోటల్ శ్రీను,ఏయాఖాన్, దామోదర్ గౌడ్,పడకంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 07 (జనం సాక్షి)

సంగారెడ్డి పట్టణం మహిళా డిగ్రీ కళాశాల లో మహేశ్వర మెడికల్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో. మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరానికి నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర మెడికల్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ మహిళ డిగ్రీ కళాశాల సంగారెడ్డి మహిళ తార డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ఇందులో దాదాపు 150 మంది విద్యార్థులకు జర్నల్ చెకప్ చేసి మెడిసిన్స్ ఉచితంగానే అందజేశామని అన్నారు. మహేశ్వర మెడికల్ హాస్పిటల్లో అత్యాధునికమైన వైద్య సేవలు అందించడంలో మహేశ్వర మెడికల్ హాస్పిటల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు. ఉచిత వైద్య శిబిరాలు ఆధునిక వైద్య సదుపాయాలు నైపుణ్యల బృందం అత్యవసర పరిస్థితులను ఎదు



ర్కొనే సదుపాయాలతో ఈ ఆసుపత్రి ప్రాంత ప్రజలకు నూతన వైద్య కేంద్రంగా నిలుస్తుంది అన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంగా రెడ్డి జిల్లా డిఎఫ్ఓ ఉపాధ్యాయులు విద్యార్థులు మహేశ్వర మెడికల్ కళాశాల వైద్యులు పాల్గొన్నారు,

## రోడ్డు భద్రత సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తం

**- వీరన్నపేటలో పోలీసులు కనువిప్పు కళా ప్రదర్శన**

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 07 : జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి సంయుక్త ఆధ్వర్యంలో చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధి వీరన్నపేట గ్రామంలో కనువిప్పు సారథి కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఎలికట్టే శైలజ శివశంకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు. ఉప సర్పంచ్ కిరణ్ కుమార్,



సిద్దిపేట పోలీస్ కనువిప్పు బృందం,బాలు, రాజు, తిరుమల సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,ననువాల కనుకయ్య,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు,తండ భిక్షపతి తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

## తాండ్ర గ్రామాన్ని పట్టణానికిదీటుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**- సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి**

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 07,జనంసాక్షి: కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ రూపురేఖలు మార్చడమే తన ముందున్న లక్ష్యం అని సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి అన్నారు. సర్పంచి అవ్వక ముందు నుంచే గ్రామంలో పలు



వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించడంతోపాటు సిసి రోడ్లు నిర్మించి ప్రజల కష్టాలను తీర్చడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో 1996,1999 సంవత్సరం లో మొత్తం 10 ఎకరాల భూమి అప్పట్లో ప్రభుత్వం కొనుగోలు చేసి రెవిన్యూ లేఔట్ చేయడం జరిగింది,ఇప్పుడు గ్రామ పంచాయతీ ప్లాట్లను టిటిసిపి(డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) లేఅవుట్‌గా మార్చడం జరుగుతుంది అని తాండ్ర గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి తెలిపారు,అంటే ఆ భూమికి చట్టబద్ధమైన అనుమతులు,నాణ్యమైన మౌలిక సదుపాయాలు (రోడ్లు, పార్కులు) కల్పించడం,గత పాలకులు ఆ లేఔట్ లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండానే పట్టాలు ఇచ్చారు,దాని వాళ్ళ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకుగురి అవుతారు కాబట్టి, ఇప్పుడుఆ లేఔట్ లో వాటర్ ట్యాంక్,అంగన్వాడీ కేంద్రం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,పార్క్, కరెంటు సదుపాయాలు అన్ని కల్పించి ఇస్తాము అనిసర్పంచ్ తెలిపారు.గత పాలకులు పట్టాలు ఇచ్చిన వారిలో మరణించిన వారిని, అనర్హులను గుర్తించి,అనర్హులను తొలిగించి వారికి ఇచ్చిన ఇళ్ల స్థలాల స్థానంలో కొత్తగా గ్రామంలో అర్హులైన నిరుపేదలకు గుర్తించి ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలిపారు. గత 2 రోజుల కిందట గ్రామ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ గారితో చర్చించడం జరిగింది,దీనికి సానుకూలంగా స్పందించి త్వరలోనే డిటిసిపి గా మార్చి ఇళ్ల పట్టాలు తహసీల్దార్ తో ఇప్పించడం జరుగుతుంది,ఎ ఒక్క నిరుపేద కుటుంబానికి అన్యాయం జరగదు అని తాండ్ర గ్రామ సర్పంచ్ ఆశాజీత్ రెడ్డి తెలిపారు. తాండ్ర గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



రాజాపూర్, ఏప్రిల్ 07(జనంసాక్షి) : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మండలంలోని వివిధ గ్రామాల 42 మంది లబ్ధిదారులకు చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్య తరగతి కుటుంబాల అమ్మాయిల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని, ఎవరూ మధ్యవర్తుల మాటలు నమ్మకూడదని సూచించారు. ప్రజలకు మరింత సేవ చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తుల జోక్యం ఎక్కువగా అయ్యిందని, ఈ మధ్యన ఒక మండలంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారి ఒక పట్టాదారుడికి, ఓ ఆర్ సీ ఇప్పించడానికి 12 లక్షల రూపాయలు తీసుకొని పని చేయించిందని నా దృష్టి కి వచ్చింది. ఇలాంటి మధ్యవర్తులు ప్రభుత్వ కార్యాలయాల్లో కనిపిస్తే సీరియస్ యాక్షన్ ఉంటుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాధాకృష్ణ, నాయక తహశీల్దార్ భారతి, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, సర్పంచ్ రామకృష్ణ, శ్రీనివాస్ నాయక్, పోలేపల్లి యాదయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం అందించిన పిఆర్‌టియు

నారాయణపేట ఏప్రిల్ 7(జనం సాక్షి): నారాయణ పేట పట్టణంలో పనిచేస్తూ ఫయాజ్ ద్దీన్ పిఆర్‌టియు సభ్యులుగా ఉండి అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు కౌసర్ బేగం, ఫసి యొద్దీన్‌లకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందా రాజ్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఆ సంఘం సంక్షేమ నిధి నుండి వచ్చిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటు పడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కా రం కోసం నిరంతరం కృషి చేస్తూ కష్టకాలంలో ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయ ణ పేట మండల విద్యాధికారి బాలాజీ,ఎం డి ఎం ఇంచార్జి యాదయ్య శెట్టి, పట్టణ అధ్యక్షురాలు వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్, మండ లం అధ్యక్షులు ఎం. రఘువీ ర్, దామర్ గిద్ద అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి ,ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాల ఎచ్ ఎం హనీఫ్ సంఘం నాయకులు నరేష్,శ్రీనివాస్, అరవింద్, బాలాజీ,వెంకట్రాములు, నాజనీన్, సునీత అధిక సంఖ్య లో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రమణీయం.. వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం



వెల్దుర్తి ఏప్రిల్ 7 జనం సాక్షి

వెల్దుర్తి పట్టణంలోని కోమటిపల్లి కాలనీలో గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే గణపతి పూజ పుణ్యావాచనము వృత్తిక హవనము వాస్తు పూజ స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి మరియు భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కమిటీ ఎన్నిక



మక్తల్, ఏప్రిల్ 07 (జనంసాక్షి)

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, జిల్లా అధ్యక్షురాలు హైమా వతి ఆధ్వర్యంలో జరిగిన మక్తల్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మక్తల్ మండలం నూతన అధ్యక్షురాలిగా శ్రీ విద్య, ఉపాధ్యక్షులుగా వై చంద్రశేఖర్, ప్రధాన కార్యద ర్శిగా అశోక్ కుమార్, సహాయ కార్యదర్శులుగా గోలపల్లి కురుమూర్తి, మానస, జిల్లా కౌన్సిలర్ గా పరంధాములును ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గత రెండు దశాబ్దాలుగా కామన్ స్కూల్ విద్యా విధానం కోసం, శాస్త్రీయమైన విద్యా విధానం కోసం, నిరంతరాయంగా ఉద్యమిస్తోంది. వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతతో ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యలపై, ఉపాధ్యాయ వ్యతిరేక జీవోలపై, ప్రభుత్వ విధానాలపై మాట్లాడుతూనే, అంతే బాధ్యతతో విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతుంది. పై అధికారుల నిరంకుశ పోకడలను నిరంతరం ప్రతిఘటిస్తుంది.అందరికీ ఒకే విధమైన నాణ్యమైన విద్య అందడం డి.టి.ఎఫ్ సామాజిక లక్ష్యాలలో ప్రధానమైందన్నారు.

## 8న జరిగే హిందూ సమ్మేళనానికి వందలాదిగా తరలిరండి




నంగునూర్, ఏప్రిల్ 7,(జనం సాక్షి)

హిందూ ఉత్సవ సమితి నర్మెట ఉప మండల శాఖ నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఈ నెల 8వ తారీకు బుధవారం రోజున ఉదయం 9-00 గంటల కు నర్మెట అప్పలాయ చెరువు దారి లో గల అఖిల ఫంక్షన్ హాల్ లో హిందూ ఉత్సవ సమితి నర్మెట ఉప మండల శాఖ ఆధ్వర్యంలో జరిగే హిందూ సమ్మేళనానికి హిందు బంధువులందరూ కుటుంబ సమేతంగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. నర్మెట ఉప మండల శాఖ నర్మెట, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, వెంకటాపూర్, అక్కాపూర్, మైసంపల్లి అప్పలాయ చెరువు నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా దత్తక్షేత్రం రాంపూర్ వ్యవస్థాపకుడు శ్రీకుప్పా శ్రీపాద శర్మ, ప్రధానవక్త గా తెలంగాణ ప్రాంత సామాజిక సద్భావన సంయోజకుడు శ్రీ నల్లన్ చక్రవర్తుల రామకృష్ణ లు పాల్గొనడం జరుగుతుందని. కార్యక్రమంలో భాగంగా లింగాభిషేకం, శ్రీపాద శర్మ, ఆర్ఎస్ఎస్ పెద్దల ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం భోజన వసతి ఉంటుందని తెలిపారు కావున హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాగలరని కోరారు.

## ఘనంగా ముగిసిన ఈట్టి ఉత్సవ్



నర్సాపూర్ ఏప్రిల్ 7 (జనం సాక్షి)

నర్సాపూర్ సమీపంలోని బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరుగుతున్న సస్టైనబిలిటీ ఆటో నమస్ వాహనాల కోసం యుటిలిటీ ట్రాన్స్ఫర్మేషన్ లో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలపై అంతర్జాతీయ సదస్సు (ETUTSAV-2026) రెండవ రోజు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐఐటీ హైదరాబాద్ చెందిన రూపేష్ గణ ప్రతావ్ వాంధరె, జపాన్ దేశానికి చెందిన ఘూఇచి టోరి, ఇండోనేషియా సలాకి రెనాల్టో జోఘూవా, పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాల్లో ఉపయోగించే పవర్ కన్వర్టర్లు పవర్ ఎలక్ట్రానిక్స్ లు వచ్చిన పురోగతులను వివరించారు ఫోటోవోల్టాఈక్స్ లిథియం బ్యాటరీల్లో ఉపయోగించే విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థల లక్షణాలు నిల్వ సాంకేతికతల ప్రాథమికను వివరించడం జరిగిందని తెలిపారు స్మార్ట్ ఎన్విరాన్ మెంట్స్ లో ఎనర్జీ పోరా కాస్టింగ్ కోసం కంప్యూటర్ విజన్ ప్రొటెక్టివ్ అనిలిటిక్స్ కలిపిన హైబ్రిడ్ ఏ ఐ విధానాలు అనే అంశంపై ప్రసంగించారు కె.వి విష్ణు రాజు ఫ్యాట్రన్స్ రవిచంద్రన్ రాజగోపాల్ ఆదిత్య విస్సం గారి తోడ్పాటు ప్రోత్సాహం వల్ల ఈ సదస్సు విజయవంతంగా నిర్వహించడం ఎంతో దోహదం చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, సంజయ్ దుబే, బంగారాజు, కళాశాల మేనేజర్ బాపిరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# 9న సిద్దిపేటలో యుద్ధోన్మాద వ్యతిరేక ర్యాలీ



సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) ఏప్రిల్ 07 : ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9న సిద్దిపేట లో అమెరికా యుద్ధన్మాద వ్యతిరేక ర్యాలీ నిర్వహిస్తున్నట్టు వేదిక ప్రతినిధులు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం సాయంత్రం కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చే శారు..ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు టీపీఎఫ్ నాయకుడు,సత్యయ్య,ఎస్ డీఎఫ్ నాయకుడు పోచబోయిన శ్రీహరి యాదవ్, సీపీఐ నాయకుడు మంద పవన్, టీపీటీఎఫ్ నాయకుడు జీ. తిరుపతి రెడ్డి, జర్నలిస్ట్ సంఘం నాయకుడు కె.రంగాచారి, మరసం కార్యదర్శి సిద్దెంకి యాదగిరి,ఎస్ టీఎఫ్ నాయకుడు మ్యాడ శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు తోట అశోక్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, చిల్ల నర్సింలు,ప్రజా సంఘాల నాయకులు సంతోష్, పీడీఎస్ యూ నాయకుడు రాజేష్, డిజిటల్ మీడియా ప్రతినిధి అమర్నాథ్,డీబీఎఫ్ నాయకుడు భీమ్ శేఖర్, బీడీఎస్ఎఫ్ నాయకుడు ఆనంద్ బీఎల్ టీయూ నాయకుడు మహేష్, తదితరులు పాల్గొని మాట్లాడారు. అమెరికా సామ్రాజ్యవాద యుద్ధన్మాదం ఫలితంగా ప్రపంచ శాంతి కు ముప్పు వాటిల్లి సామాన్య ప్రజల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాదని అన్నారు.. ఈయుద్ధం వల్ల అన్నిదేశాలతో పాటు భారత దేశం లోసైతం సంక్షోభం లో ప డిపోతున్నాదని అన్నారు.. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పోయి పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు సమస్యా త్మకంగా మారిందని అన్నారు. యుద్ధం వల్ల మానవ హననం జరుగుతూ ప్రజల జీవించే హక్కు లేకుండా పోతున్నద ని పర్యావరణం విధ్వంసం అవుతున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో యుద్ధం ఆపాలానే డిమాండ్ మేరకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగా సిద్దిపేటలో ఈనెల 9 న యుద్ధ వ్యతిరేక ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.సాయంత్రం 5 గంటలకు సిద్దిపేట హైస్కూల్ గ్రౌండ్ నుండి ర్యాలీ మొదలయి అంబేద్కర్ విగ్రహం వరకు జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీ కి రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయవాదులు జర్నలిస్టు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పదోన్నతి బాధ్యత పెంచుతుంది : జిల్లా ఎస్పీ వినీత్

నారాయణపేట ఏప్రిల్ 7(జనం సాక్షి): ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవం, మర్యాదలు మరింత పెరుగుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. పోలీసు సేవలు కేవలం విధి నిర్వర్తనకే పరిమితం కాకుం డా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఉండాలని ఆయన అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరోలో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వ హిస్తున్న శ్రీదేవి ఇటీవల హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ తన చేతుల మీదుగా శ్రీదేవికి హెడ్ కానిస్టే బుల్ హోదాకు సంబంధిం చిన పట్టీలు అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరిం త పెరగడానికి సూచిక అని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతం గా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితు డిని సానుభూతితో వినడం, వారికి తక్షణ సహాయం అందించడం, న్యాయం జరిగే లా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్ల లు, నిరుపేదలు వంటి బల హీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచిం చారు.అలాగే, శాఖలో క్రమ శిక్షణ, నిజాయితీ, సేవాభా వం వంటి విలువలను పాటి స్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబె ట్టుకోవాలని ఎస్పీ పేర్కొన్నా రు. విధి నిర్వహణలో ఉత్త మ పనితీరు కనబరిస్తే మరి న్ని అవకాశాలు, గుర్తింపు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ ఆర్ బి డిఎస్పీ మహేష్, డిసిఆర్ బి ఎస్సై సునీత, సిబ్బంది పాల్గొన్నారు.





## తాటికుంటలో చలివేంద్రం ప్రారంభం

మల్దకల్ ఏప్రిల్ 7(జనంసాక్షి) మండల పరిధిలోని తాటికుంట స్టేజీలో మంగళవారం చలివేంద్రాన్ని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ప్రారంభించారు. వేసవి ఎండలు దృష్ట్యా ప్రజలు వడదెబ్బ తలకుండగా జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతే బయటకు రావాలని ఆయన సూచించారు.ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజనర్సింలు, పంచాయతీ కార్యదర్శి సువన్న,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కుర్తి రావులచెరువు గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ భగవంతు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు : ఎస్సై

వీపనగండ్ల, ఏప్రిల్ 8 (జనం సాక్షి)



వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి, సంగినేనిపల్లి గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున ట్రాక్టర్లను పట్టుకొని యజమానుల పైన కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై జె.నరేష్ కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వ్యక్తి సోమవారం అర్ధరాత్రి అక్రమంగా ట్రాక్టర్ ఇసుక తరలిస్తుండగా,సంగినేనిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మంగళవారం ఉదయం అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇసుక అనుమతి కోసం ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



జడ్చర్ల, ఏప్రిల్ 7 (జనంసాక్షి): కావేరమ్మపేటకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు పెద్దగొల్ల నరసింహ యాదవ్ మాతృమూర్తి అంజమ్మ అకాల మరణం పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, అంజమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అంజమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి నరసింహ యాదవ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాని ఎంపిడిఒ తనిఖీ



కృష్ణ, ఏప్రిల్ 7 (జనం సాక్షి): మండలం ఖాన్ దొడ్డి మండల పరిషత్ పాఠశాల, మంగళవారం ఎంపీడీవో విజయలక్ష్మి, ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యా ర్థులతో కలిసి భోజనం చేసి, మధ్యాహ్న భోజన బియ్యాన్ని శుభ్రం చేసే విధానాన్ని పరిశీలించారు. పాఠశాలను సందర్శించి వంటగది, పరి శుభ్రత,బియ్యం, బొజనం మెనూ ప్రకారం చేశారో.. లేదో అని పరిశీలించారు. అనంతరంవంటవారితో ఉపాధ్యాయులతో సమావేశమై మధ్యాహ్న భోజనం వండే విషయంలో పరిశుభ్రతలో , బియ్యం నాణ్యతలో మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించడంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడం లో అప్రమత్తంగా ఉండాలని ఇందుకు, ప్రధానోపాధ్యాయులు, వంటవారిని అప్రమత్తం చేయాల నీ ఆదేశించారు.లేకపోతే బాధ్యత వహించాలసి వస్తుందని హెచ్చరించారు, మెనూ ప్రకారం పరిశుద్ధమైన భోజనం అందించాలని వంట కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శివ రాజ్, ,ప్రధానోపాధ్యాయులు మోహన్, ఎన్ శ్రీనివాసలు, తదితరులు, పాల్గొన్నారు.

## మూల్యాంకన పారితోషిక బకాయిలు విడుదల చేయాలి




సిద్ధిపేట, ఏప్రిల్ 7 (జనం సాక్షి) గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల మూల్యాం కన పారితోషకం చెల్లించడంతో పాటు, పారితో షికాన్ని 50 శాతం పెంచి ప్రస్తుత మూల్యాంకనం ముగిసిన వెంటనే పారితోషికాన్ని విడుదల చేయాలని టీటీజేఏసీ, యూపీఎస్సీ, జాక్టో నేతలు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో సిద్ధిపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీజేఏసీ, మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, యూపీఎస్సీ నాయకులు జి.తిరుపతి రెడ్డి, తప్పెట్ల యాదగిరి, జాక్టో నాయకులు మ్యాడ శ్రీధర్, సుంచు నరేందర్, దేవులపల్లి కిష్టయ్య , చేగూరి దేవరాజ్, రాజిరెడ్డి తదితరులు మాట్లాడుతూ 2025 మార్చిలో నిర్వహించిన ఎస్.ఎస్.సి. మూల్యాంకన పారితోషికాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పదవ తరగతి మూల్యాంకన పారితోషికాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం మూల్యాంకన కేంద్రం క్యాంప్ అధికారి, జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు. టీటీజేఏసీ, యూపీఎస్సీ, జాక్టో నాయకులు సుశాంత్, కె.రవీందర్, కె.కనకరాజు , రామంచ రవీందర్, సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మీనారాయణ, వి.శ్రీనివాస్, శశి కుమార్, జక్కుల నరసింహులు, మూల్యాంకన కేంద్రంతో పేపర్లు దిద్దుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డొంక బాటను మూసిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఊర్కొండ ఏప్రిల్ 07, (జనం సాక్షి) వందల సంవత్సరాలుగా వెళ్తున్న డొంక బాటను కొందరు మూసివేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే వారిపై చర్య తీసుకుని బాటను పునరుద్ధరించాలని ఇప్ప పహాడ్ గ్రామ రైతులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. గ్రామ రైతులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామంలోనీ ఎర్రకుంట పై మురుగన్ సుధాకర్, మాడుగుల మల్లేష్ అనే వ్యక్తులు ఎర్రగుంటపై నుండి వెళ్లే రోడ్డును పై పొలాలకు వెళ్లకుండా కక్షపూరితంగా మూసివేశారనీ రైతులు ఆరోపించారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ వందల ఏళ్ల నుండి మాకు ప్రభుత్వం పంపి ణీ చేసిన సీలింగ్ , మాన్యం భూములకు కుంట కట్ట రోడ్డు మీద నుండి వెళ్లి వ్యవసాయం చేసుకునీ జీవనం కొనసాగించే వారమనిఉన్న ఉన్న పొలం గా రోడ్డుకు అడ్డంగా కంచెను వేసి రైతులను ఇబ్బంది పెడుతూ ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడుతున్నారని వెంటనే వారిపై చర్య తీసుకుని మాకు న్యాయం చేయగలరని ఎమ్మార్వో కు ఇచ్చిన ఫిర్యాదులు గ్రామ రైతులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, మల్లేష్, దుబ్బ శివ, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

తూప్రాన్ ఏప్రిల్ 7 (జనం సాక్షి): ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండటానికి తగు జాగ్రత్త తీసుకోవాలని పోతారం సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా పోతారం పల్లె దవాఖానలో సమావేశం లో మాట్లాడారు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్యంతో ఉండడానికి పౌష్టి ఆహారం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆరోగ్యాంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుట్ట. వినోద మహేందర్ డాక్టర్ శ్యామల , సెక్రటరీ రజిత , ఏఎన్ఎం జనాభాయ్, ఆశా వర్కర్ రత్న, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# బాధితుల వద్దకే ఎఫ్ఐఆర్ నమోదు




వెల్దండ ఏప్రిల్ 06 (జనంసాక్షి ) : ప్రమాదం జరిగిన వెంటనే డయల్ 100 కి లేదా 112 లేదా మీకు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి కాల్ చేస్తే సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని సూచించారు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ కార్యక్రమం జరుగున్నదని సీఐ రఘువీర్ రెడ్డి తెలిపారు.లి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయలేని సందర్భాల్లో వారి ఇంటి వద్దనే సంఘటన వివరాలు ఫోన్ ద్వారా లేదా సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని వేగంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం. ఇలా వారికి త్వరగా న్యాయం అందించడమే లక్ష్యమని చెప్పారు.ముఖ్యంగా పోక్సో కేసులు, ఈవ్ టీజింగ్, తీవ్రమైన శారీరక నేరాలు, చైల్డ్ మ్యారేజ్, దొంగతనాలు, గృహ హింస, యాక్సిడెంట్ , చైల్డ్ లేబర్ యాక్ట్ , పని ప్రదేశంలో హరాస్మెంట్ , మహిళలపై జరిగే ఏ విధమైన నేరాలపైన మహిళ పోలీస్ ఆఫీసర్ తో కలిసి వచ్చి వారి యొక్క ఫిర్యాదును స్వీకరించి న్యాయం చేసే విధంగా సహకరిస్తామని కాల్ చేసిన వెంటనే పోలీస్ వారు వేగంగా స్పందించి బాధితుల ఇంటి దగ్గరే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని తెలిపారు. ఒకవేళ మూగ చెవిటి కండ్లు లేని వాళ్ళ యొక్క ఫిర్యాదులను వారికి సంబంధించిన స్పెషల్ ఆఫీసర్లను తీసుకొని వచ్చి వారి యొక్క ఫిర్యాదులను న్యాయం చేసే విధంగా చేస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారని తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా పోలీసింగ్ సేవలు మరింత సమర్థవంతంగా, బాధితుల సౌకర్యంగా అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం..

**మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**



పెబ్బేరు ఏప్రిల్ 7 (జనం సాక్షి)
పెబ్బేరు నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబు పనులను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వార్డు కౌన్సిలర్ ప్రారంభించారు.
మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన పెబ్బేరు ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.
గతంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్‌గా పనిచేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి. పాత్రికేయులకు భవనం కేటాయించగా, దాదాపు రెండున్నర దశాబ్దాల కాలంగా అదే భవనంలో కార్యకలాపాలు కొనసాగుతు వస్తున్నాయి. భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, నూతన భవనం నిర్మాణం అవసరమైంది. ఈ నేపథ్యంలో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మేఘారెడ్డికి విన్నవించగా స్పందించి గత పాలకవర్గం కేటాయించిన స్థలంలో నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారు. అట్టి పనులు వేగంగా, నాణ్యవంతంగా చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో ప్రెస్ క్లబ్ అనుకున్న సమయంలోనే పూర్తిచేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు, తాటికొండ కృష్ణ, శివ సాయి, మన్యం, కాంగ్రెస్ నాయకులు షకీల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, కాంట్రాక్టర్ మోతే రాములు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల, ఏప్రిల్ 7 (జనంసాక్షి): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. మంగళవారం గంగాపూర్ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన పంటకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మద్దతు ధర కల్పించేందుకే ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించామని, అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి



శ్రీరంగాపూర్ ఏప్రిల్ 7 జనం సాక్షి
శ్రీరంగాపురం మండలం పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి చంద్రశేఖర్ వయసు 37 సంవత్సరాలు తాగుడుకు బానిసై తాగిన మైకంలో కుటుంబ సభ్యులతో గొడవపడి ఆవేశంలో 14 మార్చి 2026 రోజున రాత్రి అందాల 11:30 సమయంలో ఇంట్లో నుంచి తన పొలం దగ్గరికి వెళ్లి అక్కడే ఉన్న గడ్డి మందులు తాగి అక్కడే పడి ఉండగా అతన్ని ఇంకా ఇంటికి రాలేదని అనుమానంతో అతని భార్య అనురాధ మరియు కుటుంబ సభ్యులందరికీ కలిసి వెతుకుతుండగా అతను వారి పోలము దగ్గర అపస్మాలక స్థితిలో ఉన్నాడు అతన్ని పక్కనే గడ్డి మందు డబ్బా కూడా కలదు .వెంటనే వారికి అనుమానం వచ్చి చికిత్స నిమిత్తం పెబ్బేర్ హాస్పిటల్కు తీసుకు వెళ్ళారా. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా అక్కడే చికిత్స పొందుతూ కోలుకోలేక 06.032026 సాయంత్రం చనిపోయినాడు . అట్టి విషయాన్ని మంగళవారం నాడు అతని భార్య అయిన అనురాధ శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ మన్యంపు రెడ్డి గారికి ఫిర్యాదు చేశారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం చేయించి విచారణ చేపట్టారు.

## కేజీబీవీలో ఉచిత వైద్య శిబిరం



వెల్దండ ఏప్రిల్ 06 (జనంసాక్షి) : వెల్దండ కస్తూర్బా బాలికల పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి విద్యార్థినికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.వైద్యులు డాక్టర్ సింధు, డాక్టర్ రమణకుమార్, డాక్టర్ కవిత. ప్రిన్సిపాల్ శ్రవంతి, పర్యవేక్షకులు: మురళి కృష్ణ.సిబ్బంది ఫార్మసీ ఆఫీసర్ పుష్ప, ఆరోగ్య కార్యకర్త, అనవరీ బేగం,లక్ష్మి కళ, ఆశ కార్యకర్త పద్మ పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యురాలు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో చిట్యాల వాసి మృతి



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 07: హైదరాబాద్‌లో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన బర్రె ప్రవీణ్ రెడ్డి(21) అనే యువకుడు దుర్మరణం చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రవీణ్ రెడ్డి హైదరాబాదులో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా సోమ వారం మెట్టుగూడలోని ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీ కొనడంతో ప్రవీణ్ రెడ్డి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి తల్లిదండ్రులు, ఇద్దరు సోదరులు ఉన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం



వెల్దండ ఏప్రిల్ 06 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనకు శాలు వాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఆయనతోపాటు రాష్ట్రానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సర్పంచ్ భాగ్యమ్మ ఫూల్ ల్ సింగ్ నాయక్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



అమీన్పూర్, ఏప్రిల్ 7 (జనం సాక్షి) : ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం 18 మంది లబ్ధిదారులకు రూ. 7.29 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాడ సుధారాణి, అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని యువకుడు మృతి..



సదాశివపేట ఏప్రిల్ 7(జనం సాక్షి)
కారు ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన సదాశివపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గురునగర్ కాలనీకి చెందిన కృష్ణ (24) కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో తన గ్లామర్ బైక్ (టీ ఎస్ 15 ఈ ఆర్ 1232)పై ఎన్‌హెచ్-65 బైపాస్ రోడ్డులోని నిజాంపూర్ క్రాస్ రోడ్ వద్ద సదాశివపేట వైపు వస్తుండగా హైదరాబాద్ నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న కారు (కే ఎ 32పి 4638) అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కృష్ణ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి బావ పద్మశాలి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విచ్చలవిడిగా పేలుడు పదార్థాలు

ఇష్టారాజ్యంగా బ్లాస్టింగ్ లకు పేలుడు పదార్థాల వినియోగం కల్వకుర్తి మండలం లోనివిద్యుత్ థర్మల్ ప్లాంట్ (పిల్లర్)లను బ్లాస్టింగ్ చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను పోలీస,గనులు, భూగర్భశాఖ నుంచి ఎలాంటి లైసెన్స్‌లు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వినియోగిస్తున్నారు. కల్వకుర్తి, ఊర్కొండ మండలలో పేలుడు పదార్థాల తో బ్లాస్టింగులు ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.ఏ నాయకుల అండదండలతో తెగబడుతున్నారు అన్న సందేహాలు కలుగుతున్నాయి.అధికారులకు తెలిసి కూడా తెలియనట్టుగా వ్యవహరించడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయ.

**రైతన్నలకు నష్టాన్ని చేకూర్చే బ్లాస్టింగులు :** బ్లాస్టింగ్ వల భూమి కనిపించి పోవడంతో నేలలో ఉన్న సూక్ష్మజీవులు నశిస్తాయి. ఇవే పంటలకు పోషకాలు అందించడంలో కీలకం. అవి లేకపోతే నేల శక్తి తగ్గిపోతుంది.భూమి నిర్మాణం దెబ్బతినడం వల్ల నేల పొరలు చిద్రం అవుతాయి. దీని వల్ల బోరు బావులు కూడుకపోయే ప్రమాదం వటిల్లుతుంది. మట్టిలో గాలి సమతుల్యత కూడా క్షీణిస్తుంది.పంటలకే కాకుండా మనుషుల ఆరోగ్యానికీ ప్రమాదం.దిగుబడి తగ్గి రైతుకు నేరుగా ఆర్థిక నష్టం వస్తుందిపరిసర జీవ వ్యవస్థ నష్టంపాములు, పురుగులు,ఎలుకలు వంటి జీవులు చనిపోవడం లేదాపారిపోవడం జరుగుతుంది. ఇన్ని విధాలుగా నష్టాన్ని చేకూర్చేఈ నిషేధిత బ్లాస్టింగ్ నువెంటనే ఆపివేయాలని రైతులు, ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

**పట్టించుకోని అధికారులు :** పట్టించుకోవలసిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంపై పలు విమర్శలకు దారి తీస్తున్నాయి.పేలుడు పదార్థాలు అసాంఘిశక్తులకు చేరితే ప్రమాదకరమని తెలిసికూడా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పేలుడు పదార్థాలపై నిఘా కొరవడింది. గత కొన్ని రోజులుగా కల్వకుర్తి,ఊర్కొండ మండల పరిధిలో నీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గనులు, భూగర్భ శాఖ అధికారులు గ్రానైట్ క్వారీలో వినియోగించే పేలుడు పదార్థాలైన గన్‌పౌడర్ సరఫరా చేసే సమయంలో ఎంత కొనుగోలు చేశారు? ఎవరెవరికి? ఏ మేరకు విక్రయించారు? సమయం, తేదీతో సహా రికార్డులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ రికార్డులను పోలీసులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇంత పకడ్బందీగా నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకపోవడంతో పేలుడు పదార్థాలతో ఇష్టారాజంగా వ్యవహరిస్తున్నారు.

# గ్రామల అభివృద్ధికి అందర సహకరించాలి : ఆనంద్ గౌడ్



మాగనూర్ (జనం సాక్షి): మాగనూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కోరారు. మాగనూర్ మండలంలో గతంతో పోలిస్తే ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా పాలన సవ్యంగా సాగుతుందని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో పది సంవత్సరాలపాటు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎన్ని ఇళ్లు మంజూరు చేసింది ఎన్నో ఇల్లు కట్టించిందో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, కావున వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ నాయకులు గ్రహించాల్సిందిగా మిమ్మల్ని అందరిని ప్రత్యేకంగా సహకరించాల్సిందిగా కోరుతున్నామన్నారు.

## ఫిల్మ్ ఛాంబర్ చైర్మెన్‌ను కలిసిన అర్జున్ పట్ల సర్పంచ్

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 07: అర్జున్ పట్ల సర్పంచ్ లింగంపల్లి చంద్రశేఖర్ హైదరాబాద్ లోనీ తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మెన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ను మర్యాద పూర్వకశీగా కలిశారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. మా అత్తగారి గ్రామం నుండి సర్పంచ్ గా నాకు వ్యక్తిగతంగా తెలిసిన లింగంపల్లి చంద్రశేఖర్ గెలుపొందినందుకు చాలా సంతోషం ఉందని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలి, అర్జున్ పట్ల గ్రామానికి తన సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలిపారు. ఇటీవల సర్పంచ్ లింగంపల్లి చంద్రశేఖర్ తీసిన వనజీరామయ్య షార్ట్ ఫిలిమ్ గద్దర్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైతి శ్రీశైలం. రచయత గణపురం యాదయ్య, ఎండి.జమ్మిల్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సంఘాల నేతల నిరసన



మెదక్, ఏప్రిల్ 7 ( జనం సాక్షి ):
ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి కార్యాచరణలో భాగంగా రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు మెదక్ స్పాట్ కేంద్రం వద్ద మధ్యాహ్న భోజన సమయంలో మెదక్ జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆధ్వర్యంలో డిమాండ్లను వెంటనే పరిష్కరించాల్సిందిగా ఎస్ ఎస్ సి స్పాట్ కేంద్రాల వద్ద ఉమ్మడి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో టీటీజాక్ నాయకులు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎన్. సతీష్ రావు, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏం ప్రణీద్ కుమార్, టిఆర్టిఎఫ్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి ఐలయ్య, యూపీఎస్సీ నాయకులు టిపిటిఎఫ్ జిల్లా అధ్య క్షులు కే యాదగిరి, టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి వెంకట్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జాక్టో నాయకులు, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, నాయకులు పాల్గొన్నారు.

## రైతులందరికీ సాగు నిరందించాలి

గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడు ఏప్రిల్ 7 (జనం సాక్షి) ఆయకట్టు దారులకు సంబంధించిన ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య అధికారులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మంగళవారం బోగ్గలంపల్లి ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ 26 కోట్ల రూపాయలతో బోగ్గలంపల్లి ఎత్తిపోతల పథకం ప్రారంభించారని, ఈ ప్రాజెక్టు ద్వారా హస్నాబాద్, బొగ్గులంపల్లి, ఇందూరు, నాగన్పల్లి, రాయిపల్లి, తదితర గ్రామాలకు సంబంధించి 2600 ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం రైతులకు సంబంధించి 450 ఎకరాల భూమిలో జొన్నలు, పొద్దుతిరుగుడు,తెల్ల కుసుమల పంటలు పండినట్లు చెప్పారు. అదనంగా పైప్ లైన్ నిర్మాణానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ 80 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. ఆయకట్టు రైతుల కోరిక మేరకు ప్రతి ఎకరాకు నిరందించడమే మంత్రి దామోదర్ లక్ష్మమన్నారు. పైప్ లైన్ లీకేజీలు మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని ఆయన సంబందిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు ఎత్తిపోతల పథకం చైర్మన్ జంబిగి యాదుల్, సర్పంచ్ బసవరాజ్ పటేల్, మాజీ ఎంపీటీసీ మహంకాళి, ఇరిగేషన్ డి ఈ ఎం రాజలక్ష్మి, ఏఈలు వెంకన్న, దీపిక, పలువురు ఆయకట్టు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి కోసం ఉత్సవ కమిటీల ఎన్నిక ఏకగ్రీవం

బెజ్జంకి,ఏప్రిల్07,(జనం సాక్షి): మండల కేంద్రంలో జరగనున్న మహనీయుల జయంతి ఉత్సవ వేడుకల నేపథ్యంలో ఉత్సవ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి,ఏప్రిల్ 14న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు.పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఐలేని శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శిగా ఇస్కిల్ల ఐలయ్య,కార్యదర్శిగా జనగాం శంకర్,కోశాధికారిగా తిప్పారపు శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బొల్లం శ్రీధర్ పెద్దన్న,వైస్ చైర్మన్‌గా తిప్పారపు మహేష్,ప్రధాన కార్యదర్శిగా పొట్లపెల్లి లక్ష్మణ్,కార్యదర్శిగా బొర్ర సురేష్ కుమార్,కోశాధికారిగా లింగాల బాబును ఎన్నుకున్నారు.ఇరు కమిటీల సమన్వయ కర్తలుగా లింగాల లక్ష్మణ్,వడ్లూరి పర్శరాములు,లింగాల శ్రీనివాస్,బోనగిరి రూపేష్,జేరిపోతుల మధు,దీటి బాలనర్సు,లింగాల సురేష్,బొమ్మిడి సాయి కృష్ణలను ఎంపిక చేశారు.ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మహనీయుల జయంత్యోత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడీమిక్స్ లారీ ఢీ.. విరిగిన విద్యుత్ స్తంభాలు

**- విద్యుత్ శ్రీశైలం ఫిర్యాదుతో కేసు నమోదు**

రేవల్లి, ఏప్రిల్ 08 (జనంసాక్షి)
అతివేగంగా వచ్చే విద్యుత్ స్తంభానికి ఢీకొనడంతో ఆరు స్తంభాలు విరిగిన ఘటన రేవల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రజిత తెలిపిన వివరాల మేరకు మంగళవారం ఉదయం ఏపీ 39 యూపీ 3884 నెంబర్ గల రెడీ మిక్స్ లారీ ఏదుల వైపు నుండి శానాయిపల్లి వైపు వెళ్తూ కొంకలపల్లి దగ్గర వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి విద్యుత్ వైర్లను ఢీ కొట్టడంతో, వైర్లు, 06 విద్యుత్ స్తంభాలు స్థంబాలు విరిగిపోయాయి, సంఘటన స్థలాన్ని పరిశీలించిన రేవల్లి ఏఈ శ్రీశైలం ఫిర్యాదు మేరకు డ్రైవరు రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

లారీ ఢీకొనడంతో విరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రమాదానికి కారణమైన రెడీమిక్స్ వాహనం





## కోర్పోల్‌లో డ్రైనేజ్ సోక్‌పిట్‌ల పరిశీలన

కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల్లో ఉపాధ్యాంతరం హామీ పనులను కల్పించాలి, ప్రజలకు అవగాహన కల్పించాలి, పని జరిగే చోట శ్రామికులకు తాగునీరు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మధులత , ఎంపీడీఓ కె. శంకర్, ఏపీఓ రామ్మోహన్, ఈఓ మహేశ్వర్ రెడ్డి , టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## సింగూర్ నీటిపై హెచ్ఆర్సీ కీలక ఆదేశాలు

సింగ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నేడు హెచ్ఆర్సీని ఆశ్రయించి రైతుల నీటి సమస్యను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఇబ్బందులను వివరించడంతో స్పందించిన హెచ్ఆర్సీ వెంటనే చర్యలు చేపట్టింది. ఫిర్యాదులను పరిశీలించిన కమిషన్, ప్రస్తుతం పంటలు చివరి దశలో ఉండగా నీటి కొరతతో ఎండిపోతున్న పరిస్థితిని గమనించింది. సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట కోతకు సిద్ధంగా ఉండగా, నీరు అందకపోతే రైతులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంది. రైతులు విత్తనాలు, ఎరువులు, కూలీలపై భారీగా ఖర్చు పెట్టారని, ఈ దశలో నీరు అందకపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని హెచ్ఆర్సీ అభిప్రాయపడింది.ఇప్పటికే మూడు విడతల్లో 0.90 టీఎంసీ నీరు విడుదల కాగా, చివరి విడతగా 0.30 టీఎంసీ మాత్రమే మిగిలి ఉందని కమిషన్ వెల్లడించింది. సింగూర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 7.39 టీఎంసీ నీరు అందుబాటులో ఉండటంతో వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందని సూచించింది. రైతుల పంటలను కాపాడేందుకు తక్షణ చర్యగా నీటి విడుదల ప్రారంభించాలని ఆదేశించిన హెచ్ఆర్సీ, ఈ అంశంపై తీసుకున్న చర్యలపై ఏప్రిల్ 30లోపు నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.

## నేడే శ్రీరంగాపూర్ తాసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం

**- విచ్చేస్తున్న ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి**



శ్రీరంగాపూర్ ఏప్రిల్ 7 జనం సాక్షి.
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నూతనగా నిర్మించబడిన తాసిల్దార్ కార్యాలయంను బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మె ల్యే తూడి మెఘారెడ్డి ప్రారంభిం చను న్నారు. ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్,తో పాటు కేజీబీవీస్కూల్లో 90 లక్షల నిధుల పనులను ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నా వనపర్తి శాసనసభ్యులు నియోజకవర్గ ఎమ్మెల్యే కావున ఇట్టి కార్యక్రమానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ సర్పంచులు వార్డ్ మెంబర్లు సోషల్ మీడియా నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ నేతలు తెలియజేశారు.

# వైభవంగా బేతాళస్వామి జాతర









అల్లాదుర్గం ఏప్రిల్7 (జనంసాక్షి)
తెలంగాణ లోనే ప్రసిద్ధి గాంచిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా లోని అల్లాదుర్గం మండల కేంద్రంలో వెలిసిన బేతాళ స్వామీ ఆలయ ప్రాంగణం మంగళ వారం భక్తులతో కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్రం లోనే పురాతన బేతాళ స్వామి ఆలయంగా ప్రసిద్ధి గాంచిన అల్లాదుర్గం బేతాళస్వామి జాతర ఉత్సవాలకు పొరుగు జిల్లాల నుండే కాకుండా ప్రక్క రాష్ట్రమైనా కర్ణాటక నుండి భక్తులు వచ్చి బేతాళ స్వామీ నీ దర్శించుకొని వారి మొక్కులను చెల్లించుకుంటారు. మెదక్ జిల్లాలో ఏడుపాయల వనదుర్గ భవాని మాత జాతర తర్వాత అంతటి ప్రాచుర్యాన్ని పొందినది అల్లాదుర్గం చేతాళ స్వామి జాతర. పురాతన రాతికట్టడంతో నిర్మించిన ఈ ఆలయం నాలుగు వందల సంవత్సరాల క్రితం నిర్మించినట్లు ప్రాచుర్యంలో ఉంది. ఈ బేతాలస్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉన్నది. బేతాలుడికి ప్రకృతి పరిసరాలు కనిపించే విధంగా పైకప్పుతో పాటు వెనుకవైపు గోడ మాత్రమే నిర్మించారు. బేతాలుడిని నమ్మికొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం, చుట్టూ ప్రక్కల గ్రామాలలో ప్రజలు స్వామి వారి పేరును తమ సంతానానికి పెట్టుకొని బేతమ్మ, చేతయ్య, పేర్లతో పిలుచుకుంటారు. కోర్కెలు నెరవేరిన భక్తులు బోనాలు, గండ జ్యోతులు, ప్రదక్షిణలతో బేతాళ స్వామీకి వారి మొక్కులు చెల్లించుకుంటారు. బేతాళ స్వామీ జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమం జరిగింది. చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి రంగు రంగులతో సుందరంగా అలంకరించిన ఎడ్ల బండ్లు, పొట్టేళ్ళ బండి భక్తులను ఆకట్టు కున్నాయి. బండ్ల ముందు బాజా భజంత్రీలతో నృత్యాలు చేస్తు బేతాళ స్వామి ఆలయం చుట్టూ బండ్లను ఊరేగించారు. ఈ జాతర బండ్ల ఊరేగింపు తిలకించడానికి వేలాధిగా ప్రజలు తరలివచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు నిర్వాహకులు పలు ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లాదుర్గం సిఐ, రేణుకారెడ్డి, ఎస్ఐ శంకర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం పరుచుకోవాలి

రాయికోడు, ఏప్రిల్ 7, (జనం సాక్షి) ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. మండల కేంద్రమైన రైకోడ్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర సందర్భంగా వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్, సర్పంచ్ రాధా తుకారం, వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు లతో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజులుగా దేవాలయ కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, రక్తదానాలు అందించడం చాలా అభినందనీయం అన్నారు. రక్తదానంతో మరొకరి ప్రాణం కాపాడవచ్చు అన్నారు. అనంతరం నిర్వహించిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా సోమవారం రాత్రి వివిధ గ్రామాల భక్తులు కళాకారులు భజన కీర్తన నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఈవో శివ రుద్రప్ప, ఎస్సై చైతన్య కిరణ్, ఏ ఎస్ ఐ యాదయ్య, పలువురు వైద్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఇందురు కృష్ణ, రాధాకృష్ణ మెమోరియల్ కరస్పాండెంట్ కె పాండు డాక్టర్ వెంకటేశం సంగమేశ్వర్ పాటిల్ విట్టల్ రావు కులకర్ణి, డి శంకర్, జి శివకుమార్, లక్ష్మణ్, పలువురు అర్చకులు, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నర్సాపూర్ ఏప్రిల్ 7 (జనం సాక్షి)
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నవీన్ న్యాయవాది స్వరూప రాణిలు అన్నారు. నర్సాపూర్ చైర్మన్ ఎం. హేమలత, నేతృత్వంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ డి. శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్, లీగల్ సర్వీస్ న్యాయవాది సి. హెచ్. స్వరూప రాణిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. రోజు వారీగా శారీరక వ్యాయామం, సురక్షితమైన టువంటి ఆహారం, శ్రేష్టమైన పండ్లు, కాలాను గుణంగా దొరికే శ్రేష్టమైన పండ్లు ఫలాలను తీసుకుని ఆరోగ్యవంతమైనటువంటి జీవితాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సహాయ న్యాయవాదులు న్యాయవాది బేగ్, నవరతన్, లీగల్ సర్వీస్




సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు రోగులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అయూబ్ పాషా**

ఉర్కొండ ఏప్రిల్ 07, (జనం సాక్షి)
మండలంలోని రేవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ అయూబ్ పాషా ఊరుకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని



అందుకున్నారు. ఈ సందర్భంగా అయూబ్ పాషా మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణకు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని తెలియజేశారు.

## బస్సు సౌకర్యం కల్పించండి.. గ్రామస్తుల విజ్ఞప్తి



రాజోలి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : గ్రామానికి నేటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల చదువుకు దూరమవుతున్నరని సోమవారం పెద్ద ధన్వాడ గ్రామస్తులు మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాను కలిసి విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రజలకు మాత్రం అందని ద్రాక్ష లాగానే మారిందని మండిపడ్డారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే ప్రైవేటు వాహనాలను తీసుకొని వెళ్లాల్సిందే ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వాహనదారులు అందిన కాడికి దండిగా డబ్బులు దోచుకుంటున్నారు. అలాగే వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పల్లె పల్లెకు ఆర్టీసీ బస్సులను నడిపిస్తామని అధికారులు చెబుతున్న అది మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామం నుండి ఉన్నత విద్యకు వెళ్తున్న విద్యార్థులు, జిల్లా కార్యాలయాలకు, వైద్య సేవలకు, ఇతరత్రా పనులకు వెళ్లేవారు నేరుగా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి మా గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు.

## నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయించిన వార్డు మెంబర్ రాజ్యలక్ష్మి

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 7 జనం సాక్షి : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఆరో వార్డులో ఇండ్ల ముందర కరెంటు వైర్లు ఉన్నందున వారికి ప్రమాదకరంగా ఉందని వార్డు మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి కి కాలనీవాసులు తెలుపగా వారు గ్రామ సర్పంచ్ ముంత మద్దిలేటి యాదవ్ విద్యుత్ ఏఈ గారి దృష్టికి తీసుకువెళ్లి వారు వెంటనే



స్పందించి స్తంభాన్ని ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు. అలాగే దిమ్మెను కూడా దగ్గర ఉండి కట్టించడం జరిగింది. కాలనీవాసులు వార్డు మెంబర్ కు రాజ్యలక్ష్మి, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.